సాక్షి
పశ్చిమగోదావరి
శనివారం । 30 । డిసెంబర్ । 2023



ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర'

జిల్లావ్యాప్తంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. సచివాలయాల పరిధిలో జరిగే పోటీలపై యువత ఆసక్తి చూపుతోంది. 8లో ▸



అట్రాసిటీ కేసులకు ప్రాధాన్యం

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని, జాప్యానికి తావులేదని ఏలూరు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. 8లో ▸



అమ్మ ప్రేమను మించింది లేదు

అమ్మ ప్రేమను మించింది ప్రపంచంలోనే లేదని ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు అన్నారు. ఏలూరులో త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. 8లో ▸

న్యూస్‌రీల్

సీఎం సభ విజయవంతం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం: భీమవరంలో సీఎం జగన్ సభ పూర్తి విజయవంతంగా జరిగిందని విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. సభ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగనన్న విద్యాదీవెన పూర్తి రీయింబర్స్‌మెంట్ పథకంలో విద్యార్థులకు త్రైమాసికం నిధులు జమచేసేందుకు భీమవరంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రజలు, మహిళలు, విద్యార్థులు భారీగా తరలిరావడానికి కృషిచేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పట్టణంలో ముఖ్యమంత్రి రోడ్‌షో, సభ విజయవంతంగా సాగడానికి శ్రమించిన అధికారులు, మీడియా ప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

మావుళ్లమ్మ సన్నిధిలో మంత్రి కొట్టు



అమ్మవారిని దర్శించుకుంటున్న మంత్రి కొట్టు

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరంలో మావుళ్లమ్మవారిని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ శుక్రవారం దర్శించారు. ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లికార్జునశర్మ ఆధ్వర్యంలో ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. మంత్రి కొట్టు ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ ఈఓ యర్రంశెట్టి భద్రాజీ శేషవస్త్రంతో ఆయన్ను సత్కరించి ఫొటో అందజేశారు. ధర్మకర్తల మండలి చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు, ధర్మకర్తలు రామాయణం సత్యనారాయణ, ముత్యాల రామారావు, తాళ్లపూడి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికత పాత్ర కీలకం



మాట్లాడుతున్న నిట్ ప్రొఫెసర్ శంకర్

తాడేపల్లిగూడెం: దేశాభివృద్ధిలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు సాంకేతికతను సక్రమంగా వినియోగించుకుంటే ఉజ్వల భవిష్యత్‌ను సొంతం చేసుకోవచ్చని నిట్ ఆచార్యుడు డాక్టర్ పెద్దపాటి శంకర్ అన్నారు. గుంటూరు, ఒంగోలు, మార్కాపురం, పెదవేగి జవహర్ నవోదయ విద్యాలయాలకు చెందిన వందమంది విద్యార్థినులు శుక్రవారం ఏపీ నిట్‌ను సందర్శించారు. శంకర్ మాట్లాడుతూ కళాశాల స్థాయిలోనే సృజనశీల వ్యాపార ఆలోచనలకు ఆకృతినిస్తే అంకుర పరిశ్రమలు ఊపిరిపోసుకుంటాయన్నారు. లక్ష్య సాధనకు అనునిత్యం సాధన చేయాలన్నారు. కాలానుగుణంగా వస్తున్న సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకుంటే కొలువులకు కొదవ ఉండదన్నారు. కొత్త ఆలోచనలు, విభిన్న ప్రాజెక్టులు, ఆవిష్కరణలతో మెరవాలని ఆకాంక్షించారు. డాక్టర్ వి.సందీప్, టి.రమేష్, నవోదయ అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు నిట్ ప్రాంగణంలోని ఇండోర్ స్టేడియం గ్రంథాలయం, ప్రయోగశాలలు, వర్కుషాపులను సందర్శించారు.

సైన్స్ ఫేర్‌లో ప్రతిభ



రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన చింతలపూడి బాలికలు

చింతలపూడి: రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో చింతలపూడి హైస్కూల్ విద్యార్థినులు కె.మహిత, ఎం.శ్రీవర్షిణి ప్రథమ స్థానంలో నిలిచినట్టు హెచ్ఎం మురళీకృష్ణ శుక్రవారం తెలిపారు. కడపలో రెండు రోజులపాటు జరిగిన సైన్స్‌ఫేర్‌లో తమ విద్యార్థినులు రూపొందించిన ఆటోమాటిక్ ఇంటర్ లాకింగ్ సిస్టమ్, కవచ్ టెక్నాలజీని ఉపయోగించి రైళ్లలో ప్రమాదాలను నివారించడంపై ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అలాగే మహిత నూరుశాతం హాజరు నమోదు చేసుకున్న విద్యార్థినిగా కూడా ప్రథమ బహుమతిని సాధించిందన్నారు. విద్యార్థులతో పాటు గైడ్ టీచర్ కె.రవికుమార్‌ను జిల్లావిద్యాశాఖాధికారి పి. శ్యామ్ సుందర్, ఎంఈఓలు జి.రామారావు, ఎస్.కిరణ్‌బాబు, ఉపాధ్యాయులు అభినందించారు.



జగనన్న విద్యా దీవెన సభా వేదికపై సీఎం జగన్, మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, మంత్రులు కొట్టు సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, మేరుగ నాగార్జున, తానేటి వనిత, చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, విప్ గ్రంధి శ్రీనివాస్ , ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేలు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, తెల్లం బాలరాజు, తలారి వెంకట్రావు, దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీలు కవురు శ్రీనివాస్ , వంకా రవీంద్రనాథ్, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, కలెక్టర్ ప్రశాంతి తదితరులు

భీమవరం.. బ్రహ్మరథం



పోటెత్తిన అభిమానం.. భీమవరంలో గ్రంధి వెంకటేశ్వరరావు జూనియర్ కళాశాల సమీపంలోని సభా ప్రాంగణంలో అశేష జనవాహిని



అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

2024.. వన్స్‌మోర్

- సీఎం జగన్‌కు నీరా'జనం'
- సభకు అశేషంగా తరలి వచ్చిన ప్రజలు
- జగనన్న విద్యాదీవెన నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి
- భీమవరం అభివృద్ధికి వరాలు
- జగనన్న కాలనీలకు రూ.39 కోట్లు

సాక్షి, భీమవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి జిల్లా కేంద్రం భీమవరంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. విద్యార్థులు, మహిళలు వెల్లువలా తరలివచ్చి అడుగడుగునా అభిమానం చూపుతూ అక్కున చేర్చుకున్నారు. హెలీప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకూ సంక్షేమ సారథికి ఘనస్వాగతం పలికారు. 'జై జగన్.. జై సీఎం.. 2024 భీమవరం వన్స్‌మోర్..' అంటూ నినదించారు. భీమవరంలోని గ్రంధి వెంకటేశ్వరరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని ప్రాంగణంలో శుక్రవారం రాష్ట్రస్థాయిలో జగనన్న విద్యాదీవెన నిధులను సీఎం జగన్ విడుదల చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఎం జగన్ మీట నొక్కి నేరుగా విద్యార్థులు, తల్లుల ఖాతాలకు నగదు జమచేశారు. తాడేపల్లి నుంచి హెలికాప్టర్‌లో ఉదయం 10.40 గంటలకు పట్టణంలోని లూథరన్ స్కూల్‌లో హెలీప్యాడ్‌కు సీఎం జగన్ చేరుకున్నారు. అక్కడి నుంచి బస్సులో రోడ్డు మార్గం ద్వారా 11.35 గంటలకు సభా వేదిక వద్దకు వచ్చారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

జై జగన్.. జైజై జగన్..

గంటపాటు ప్రసంగించిన సీఎం జగన్ నాలుగున్నరేళ్ల పాలనలో కనీవినీ ఎరుగని రీతిలో పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి తెచ్చిన విప్లవాత్మక మార్పులు వివరిస్తూ.. ప్రతిపక్షాల కుట్ర రాజకీయాలను ఎండగట్టారు. సీఎం ప్రసంగిస్తున్నంత సేపూ ఈలలు, చప్పట్లతో విద్యార్థులు, మహిళలు, అభిమానులు మద్దతు పలికారు. ప్రజల ఉత్సాహం చూసి సీఎం సైతం చిరునవ్వుతో అభివాదం చేశారు. నాలుగున్నరేళ్లలో పేద విద్యార్థులు ప్రపంచంతో పోటీపడేలా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని వివరిస్తూ మీ భవిష్యత్తు కోసం జగన్ మామ అడుగులు వేశాడని అన్నప్పుడు విద్యార్థులు జై జగన్ అంటూ నినదించారు. సీఎం జగన్ ప్రసంగానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలికారు.

అడుగడుగునా పూలవర్షం

సీఎం జగన్ రాక కోసం ఉదయం నుంచే ప్రజలు ఎదురుచూశారు. హెలీప్యాడ్ నుంచి తాలుకాఫీస్ రోడ్డు, వెంకట్రామ టాకీస్ రోడ్డు, పీపీ రోడ్డు, తాడేపల్లిగూడెం రోడ్డు, బైపాస్ రోడ్డు మీదుగా సభా ప్రాంగణం వరకు జనసందోహం కనిపించింది. జై జగన్ అంటూ జననేతకు దారిపొడవునా పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. సభా వేదిక వద్ద విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సభ అనంతరం సీఎం జగన్‌కు ప్రజాప్రతినిధులు, నేతలు, అధికారుల నుంచి ఆత్మీయ సత్కారం లభించింది.

శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, మేరుగ నాగార్జున, తానేటి వనిత, దాడిశెట్టి రాజా, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్సీ, సీఎం ప్రోగ్రామ్స్ కో–ఆర్డినేటర్ తలశిల రఘురాం, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, ఎమ్మెల్యేలు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, తెల్లం బాలరాజు, కొఠారు అబ్బయ్య చౌదరి, పుప్పాల వాసుబాబు, తలారి వెంకట్రావు, వీఆర్ ఎలీజా, దూలం నాగేశ్వరరావు, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్సీలు కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, పాలకొల్లు సమన్వయకర్త గుడాల గోపి, టీటీడీ బోర్డు మెంబర్లు మేకా శేషుబాబు, గాదిరాజు సుబ్బరాజు, కార్పొరేషన్ల చైర్మన్లు పాతపాటి శ్రీనివాసరాజు, పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, చీర్ల పద్మశ్రీ, మేడిది జాన్సన్, వేండ్ర వెంకటస్వామి, చెల్లెం ఆనందప్రకాష్, బూసి వినీత తదితరులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులతో మమేకం

భీమవరం అర్బన్ /భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం లూథరన్ హైస్కూల్‌లో హెలీప్యాడ్ వద్ద సీఎం జగన్‌కు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. సభ అనంతరం మధ్యాహ్నం 2.05 గంటలకు సీఎం జగన్ తిరిగి లూథరన్ హైస్కూల్ వద్దకు చేరుకున్నారు. మధ్యాహ్నం 3.55 గంటల వరకు సుమారు 600 మంది నాయకులు, కార్యకర్తలతో ఆయన మమేకమయ్యారు. అనంతరం హెలికాప్టర్‌లో తిరిగి పయనమయ్యారు.



బటన్ నొక్కి విద్యాదీవెన నిధులు విడుదల చేస్తున్న సీఎం జగన్



సభాస్థలిలో విద్యార్థుల కేరింతలు

రియల్ హీరో గ్రంధి

రియల్ లైఫ్‌లో హీరో అంటూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌పై సీఎం జగన్ ప్రశంసలు కురిపించారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోయినా పర్వాలేదు భీమవరాన్ని పశ్చిమగోదావరి జిల్లా కేంద్రంగా చేయాలని విప్ గ్రంధి కోరిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సభలో విప్ గ్రంధి శ్రీనివాస్ కోరిక మేరకు జగనన్న కాలనీల్లో లెవిలింగ్, రోడ్డు, డ్రెయిన్ల అభివృద్ధికి రూ.39 కోట్లు, పట్టణంలోని యనమదుర్రు డ్రెయిన్ పై ఫుట్‌పాత్ బ్రిడ్జికి రూ.5.80 కోట్లు, భీమవరం రూరల్, వీరవాసరం మండలాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నట్టు సీఎం జగన్ ప్రకటించారు.

వైఎస్సార్ కుటుంబానికి రుణపడి ఉంటా..

ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ వైఎస్సార్ కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తండ్రి వైఎస్సార్ మాదిరిగా సీఎం జగన్ ఎంతో ఆదరించారని, ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నూతన జిల్లాల ఏర్పాటులో భీమవరాన్ని పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం చేయడంపై సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 2019 ఎన్నికల్లో సీఎం జగన్ ప్రోత్సాహంతోనే భీమవరంలో పవన్‌కల్యాణ్‌పై విజయం సాధించానన్నారు. మహనీయుల చిత్రపటాలు పెట్టుకుని గత ఎన్నికలకు వచ్చిన పవన్‌కల్యాణ్ ఇప్పుడు వారందరి ఫొటోలు తీసేసి చంద్రబాబు ఫొటోతో వస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పకుండా సంక్షేమ పాలన సాగిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజల ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించి మరలా జగన్ సీఎం కావడం ఖాయమన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యం

కలెక్టర్ పి.ప్రశాంతి

విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. నాడు–నేడు, అమ్మఒడి, గోరుముద్ద, విద్యార్థులకు ట్యాబులు, ఉన్నత చదువులకు ఊతమిచ్చేలా జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, విదేశీ విద్యాదీవెన పథకాలు పేదల ఇంట విద్యాకాంతులు నింపుతున్నాయన్నారు.



జగనన్నకు జేజేలు



పూలవర్షం కురిపిస్తున్న మహిళలు



థ్యాంక్యూ జగన్ మామయ్య అంటూ చిన్నారి

ఘన స్వాగతం





సీఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్న విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, మంత్రులు కొట్టు సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, కొఠారు అబ్బయ్యచౌదరి, పుప్పాల వాసుబాబు, తెల్లం బాలరాజు, దూలం నాగేశ్వరరావు, వీఆర్ ఎలీజా, తలారి వెంకట్రావు, ఎమ్మెల్సీలు కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, పాలకొల్లు ఇన్‌చార్జి గుడాల గోపి

క్లుప్తంగా

కనులపండువగా తిరువీధి సేవ



క్షేత్ర పురవీధుల్లో తొళక్క వాహనంపై ఊరేగుతున్న స్వామి, అమ్మవార్లు, గోదాదేవి

ద్వారకాతిరుమల: చినవెంకన్న దివ్య క్షేత్రంలో శుక్రవారం శ్రీవారి తిరువీధి సేవ నేత్రపర్వంగా జరిగింది. ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని నిత్యం ఆలయంలో విశేష కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా ఉదయం స్వామి, అమ్మవార్లు, గోదాదేవి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన తొళక్క వాహనంపై ఉంచి విశేష పుష్పాలంకారాలు చేశారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, అర్చకులు, పండితుల వేద మంత్రోచ్చరణలు, గజ సేవల నడుమ స్వామివారి వాహనం క్షేత్ర పురవీధుల్లో తిరుగాడింది. ఆ తరువాత స్థానిక ధనుర్మాస మండపంలో శ్రీవారు, అమ్మవార్లకు అర్చకులు విశేష పూజలు జరిపి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా స్వామివారి తిరువీధి సేవ రాత్రి సైతం కన్నులపండువగా జరిగింది.

రోడ్డు ప్రమాదం కేసులో జైలుశిక్ష

చాట్రాయి: అజాగ్రత్తగా ఆటో నడిపి, ఇద్దరి మృతికి కారణమవడంతో పాటు.. 16 మంది గాయపడడానికి కారకుడైన ముద్దాయికి జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ఎస్సై స్వామి తెలిపారు. 2016 ఆగస్టు మూడున వాహనాన్ని అజాగ్రత్తగా నడిపి, చింతలపూడి మండలం ఫాతిమాపురానికి చెందిన అబ్బదాసరి ఫ్రాన్సిస్, లక్ష్మిల మృతికి, మరో 16 మంది గాయపడడానికి కారకుడైన ఆటో డ్రైవర్ పొదిలి నాగేశ్వరరావు(40)కు తిరువూరు ఏజేఎఫ్‌సీఎం కోర్టు మేజిస్ట్రేట్ జరిమానా, జైలు శిక్ష విధించారు. ముద్దాయికి 18 నెలల జైలు శిక్ష, రూ.500 జరిమానా విధించారు. చనిపోయిన ఇద్దరి కుటుంబాలకు రూ.25,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని తీర్పు చెప్పారు.



మొగల్తూరు: కేపీ పాలెంలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు



కాళ్ల : సీసలి ఏలూరుపాడు హైస్కూల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో కబడ్డీ ఆడుతున్న దృశ్యం



తాడేపల్లిగూడెం రూరల్ : కడియద్ద జెడ్పీ పాఠశాలలో బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతున్న దృశ్యం

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర'

పశ్చిమ గోదావరి జిల్లాలో 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలు ఉత్సాహపూరిత వాతావరణంలో సాగుతున్నాయి. వివిధ సచివాలయాల పరిధిలో బ్యాడ్మింటన్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ తదితర పోటీల్లో విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారు. శుక్రవారం పలుచోట్ల ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులు పాల్గొని క్రీడాకారుల్ని ఉత్సాహపరిచారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ నెల 26న ప్రారంభమైన ఈ పోటీలు నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నారు. విజేతలకు ప్రతిస్థాయిలోనూ బహుమతులు అందించనున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఆకివీడు : స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు



పోడూరు : వాలీబాల్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

సమష్టి కృషితో అదుపులో నేరాలు

జిల్లా ఎస్పీ రవిప్రకాష్



భీమవరం: జిల్లాలో ఏడాది కాలంగా పోలీసు సిబ్బంది సమష్టి కృషితో నేరాలు అదుపుచేయగలిగామని ఎస్పీ యు.రవిప్రకాష్ చెప్పారు. శుక్రవారం భీమవరంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా పోలీసుల వార్షిక పనితీరు, నేర గణాంకాల సమీక్షను వివరించారు. ప్రధానంగా మహిళలు, చిన్నారులు, బలహీనవర్గాల భద్రత దిశగా అడుగులు వేస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే అరాచక శక్తులపై ఉక్కుపాదం మోపినట్లు చెప్పారు. మత్తుపదార్థాల వినియోగం, రవాణ పూర్తిగా అరికట్టడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించామన్నారు. లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు రాజీచేయడం ద్వారా జిల్లా ప్రత్యేక స్థానాన్ని సాధించిందన్నారు. దిశ పోలీసు సిబ్బంది కోసం ప్రత్యేకంగా ఉచిత వైద్యసేవలు అందించడానికి ఆసుపత్రి, క్యాంటీన్ నిర్వహణ, సిబ్బంది పిల్లలకు విద్య, ఉద్యోగావకాశాల్లో చేయూత నందించడానికి ఉచితంగా కంప్యూటర్ శిక్షణ, సివిల్ కోచింగ్, ఎస్ఐ ట్రెనింగ్ ఇప్పిస్తున్నట్లు ఎస్పీ రవిప్రకాష్ వివరించారు. నాటుసారాపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేయడంతో జిల్లాలోని 50 రెడ్‌జోన్ గ్రామాలలో సారా తయారీకి అడ్డుకట్ట వేసి గ్రీన్‌జోన్ గ్రామాలుగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. గత ఏడాది 7,084 కేసులు నమోదు కాగా ప్రస్తుత సంవత్సరం 5,932 కేసులు మాత్రమే నమోదయ్యాయన్నారు. దోపిడీ కేసులు గత ఏడాది 10 నమోదు ప్రస్తుత ఏడాది 5 కేసులు నమోదయ్యాయని, దోపిడీ కేసుల్లో రూ.9.90 లక్షల సొత్తు పోగా.. మొత్తం స్వాధీనం చేసుకున్నామన్నారు. జగనన్నకు చెబుదాం స్పందనలో 3,420 ఫిర్యాదు స్వీకరించగా వాటిలో 2,901 ఫిర్యాదులు పరిష్కరించినట్లు ఎస్పీ చెప్పారు. మోబీ ట్రాక్ ద్వారా రూ.1.43 కోట్ల విలువైన 854 సెల్‌ఫోన్స్ రికవరీ చేసినట్లు తెలిపారు.

కొత్త ఏడాది లక్ష్యాలివే

రానున్న సంవత్సరంలో మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించేలా నూతన ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఎస్పీ రవిప్రకాష్ చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. రానున్న పార్లమెంట్, శాసనసభ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణ నెలకొల్పడానికి కృషి చేస్తామని ఎస్పీ రవిప్రకాష్ వివరించారు. సమావేశంలో భీమవరం డీఎస్పీ బండారు శ్రీనాథ్, వన్‌టౌన్, టూటౌన్ సీఐలు అడబాల శ్రీను, గుత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అమ్మ ప్రేమను మించింది లేదు

ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు



ఏలూరు (ఆర్ఆర్‌పేట): అమ్మ ప్రేమను మించింది ఈ ప్రపంచంలోనే లేదని ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వర రావు అన్నారు. స్థానిక రామచంద్రరావు పేట శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ వేంకటేశ్వర వైభవం అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి కోరిన ప్రతి కోరికనూ నెరవేర్చితేనే పుత్రులు ఆమె రుణం తీర్చుకున్నట్లు అని తెలిపారు. సాక్షాత్తూ శ్రీ వేంకటేశ్వర స్వామి తన తల్లి వకుళమాతను సేవించుకుని భక్తులకు తల్లిప్రేమను గురించి చెప్పారన్నారు. తల్లిని గౌరవించే వారే శ్రీవారికి దగ్గరవుతారన్నారు. సమాజంలో గోవులను రక్షించేవారిని, గోశాలలను పోషించే వారిని గురించి శ్రీ వేంకటేశ్వర స్వామి ఎల్లప్పుడూ ఆలోచిస్తారని ప్రపంచంలో దేని పవిత్రత అయినా కొంతకాలానికి పోతుందేమో కానీ గోవు పవిత్రత ఎప్పటికీ నశించదన్నారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి అవతారంలోని ముఖ్య ఘట్టాలను భక్తులకు వివరించారు. తొలుత ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ తోలేటి శ్రీనివాస్, అర్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజాచార్యులు, ట్రస్టీలు, కార్యనిర్వహణాధికారి నాగం సన్యాసి రావు చాగంటి కోటేశ్వర రావుకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని స్వామి వారిని చాగంటి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, నిత్యార్చన నిర్వహించి అనంతరం శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి నిత్య కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి విశేష అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం 5 గంటలకు వైవీవీఎస్ శ్రీలక్ష్మి, చార్లగడ్డ యశశ్రీ భక్తి సంగీత కచేరి నిర్వహించారు. అనంతరం మైలవరపు లక్ష్మీ నరసింహం రామాయణంపై ప్రవచనం చేశారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు ప్రాధాన్యతనివ్వాలి

కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు(మెట్రో): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో త్వరితగతిన సత్వర న్యాయం అందించడంలో ఎలాంటి జాప్యానికి తావులేదని, సమస్యపై స్పష్టంగా చర్చించి పరిష్కరించడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం సాయంత్రం ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో చార్జీషీట్ త్వరితగతిన ముగించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గత జూన్ నుంచి ఇంతవరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద 59 కేసులు నమోదయ్యాయని, వీటిలో హత్యకు సంబంధించి 2, అత్యాచారానికి సంబంధించి 4, ఇతర కేసులు 59 నమోదయ్యాయన్నారు. వీటిలో 56 కేసులకు సంబంధించి బాధితులకు ఎఫ్ఐఆర్ స్థాయిలో రూ.42,87,500, చార్జిషీట్ స్థాయిలో 18 మంది బాధితులకు రూ.19,25,000 అందించామన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో సివిల్ రైట్స్ డేని నిర్వహించాల్సిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు న్యాయం చేసేందుకు ప్రాధాన్యత ఇచ్చి కేసులకు సంబంధించి త్వరితగతిన చార్జీషీట్ దాఖలు చేస్తున్నామని, కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలవరం నిర్వాసితుల కాలనీలలో శ్మశాన వాటికలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, గిరిజన ప్రాంతాలలోని పాఠశాలల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు, గిరిజన వసతి గృహాలలో సీసీ టీవీలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. నిర్వాసితుల కాలనీలలో శ్మశాన వాటికల ఏర్పాటుకు ప్రభుత్వ భూమి లేదా భూసేకరణకు చర్యలు తీసుకోవాలని, గిరిజన ప్రాంతాలలోని వసతి గృహాలలో సీసీ టీవీలు, పాఠశాలల్లో క్రీడా మైదానాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, డీఆర్ఓ ఎవీఎస్ఎస్, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ విజయ్ ప్రకాష్, జిల్లా పంచాయతీ అధికారి తూతిక విశ్వనాథ్ శ్రీనివాస్, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, జంగారెడ్డిగూడెం ఆర్డీవో అద్దయ్య, ఏలూరు ఇన్‌చార్జి ఆర్డీఓ దేవకీదేవి, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ వరప్రసాద్, ఉప రవాణా కమిషనర్ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం రైతుకు అందించడమే లక్ష్యం




చినమల్లంలో రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్తలు

పెనుగొండ: వ్యవసాయ శాస్త్రవేత్తలు రూపొందించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించి అండగా ఉండడమే దత్తత లక్ష్యమని మార్టేరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎంవీ కృష్ణాజీ అన్నారు. వరిపరిశోధన స్థానం దత్తత తీసుకొన్న పెనుగొండ మండలం చినమల్లంలో శుక్రవారం దాళ్వా వరిసాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతు శిక్షణ ఎంతో మేలు చేస్తుందన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో వరి, కూరగాయల పంటలలో నూతన రకాలను ప్రయోగాత్మకంగా పరిశీలించడం, సామూహిక ఎలుకల నిర్మూలన నిర్వహణ, సమగ్ర పంటల యాజమాన్యంపై అవగాహన, పశువులకు హెల్త్ క్యాంప్‌ల నిర్వహణ, గ్రామీణ మహిళలకు వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సస్య ప్రజనన విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వై సీష్ మాట్లాడుతూ గ్రామంలో ఎంటీయూ 1121 సాగు చేస్తున్నారని, తొందరగా నాట్లు పూర్తిచేసుకోవాలని సూచించారు. నారుమడి ఆలస్యమైతే కేవలం 120 రోజుల్లో కోతకు వచ్చే ఎంటీయూ 1273, ఎంటీయూ 1293 రకాలను సాగు చేసుకోవాలని సూచించారు. నారుమడిలో ఎరువులు, కలుపు మందులపై అవగాహన కల్పించారు. మరో శాస్త్రవేత్త డాక్టర్ ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ నారుమడిలో మొవ్వ పురుగు నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ క్లోరిపైరిపాస్ లేదా, 1.6 మిలీ మోనోక్రోటోపాస్ విత్తనం వేసిన 10వ రోజు, 17వ రోజు పిచికారి చేయాలన్నారు. నారుమడి తీయడానికి వారం రోజుల ముందు సెంటు మడికి 160 గ్రాముల వంతున కార్బోఫ్యూరాన్ 3 శాతం సీజీ గుళికలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.శ్రీనివాస రావు, వ్యవసాయాధికారి పి.స్పందన పాల్గొనగా, ఎంటీయూ 1273, ఎంటీయూ 1293 విత్తన కిట్లను పంపిణీ చేశారు.

19 లోపు దూర విద్య కోర్సుల ఫీజు చెల్లించాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో దూరవిద్యా విధానంలో నిర్వహించే పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు ఫీజులను చెల్లించడానికి గడువు తేదీలను విడుదల చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పీ.శ్యామ్ సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023- 24 విద్యా సంవత్సరానికి 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు మార్చి 18 నుంచి 27 వరకూ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు హాజరుకాగోరు అభ్యర్థులు పదో తరగతిలో ఒక్కో సబ్జెక్టుకు రూ.100, ఇంటర్‌లో ఒక్కో సబ్జెక్టుకు రూ.150 ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. పరీక్ష ఫీజులు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా జనవరి 5 నుంచి 19 లోపు చెల్లించవచ్చన్నారు. రూ.25 అపరాధ రుసుంతో జనవరి 27 వరకూ, రూ. 50 అపరాధ రుసుంతో ఫిబ్రవరి 3 వరకూ చెల్లించవచ్చని తెలిపారు. ఈ గడువులోపు చెల్లించలేని వారు తత్కాల్ విధానంలో పదవ తరగతికి రూ. 500, ఇంటర్మీడియట్‌కు రూ. 1000 అపరాధ రుసుముతో ఫిబ్రవరి 9 వరకూ చెల్లించవచ్చన్నారు. ఇతర సందేహాల నివృత్తికి తమ సమీపంలోని ఓపెన్ స్కూల్ అధీకృత స్టడీ సెంటర్లను కానీ, జిల్లా విద్యాశాఖాధి కార్యాలయంలో గానీ సంప్రదించవచ్చన్నారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కేంద్ర కార్యదర్శి



కలెక్టర్ వెంకటేష్‌తో మాట్లాడుతున్న గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కేంద్ర కార్యదర్శి సుశీల్ బడింగ్

ఏలూరు(మెట్రో): జిల్లాలో రెండు రోజుల పర్యటన కోసం వచ్చిన కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ కార్యదర్శి సుశీల్ బడింగ్ శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని గిరిజన గ్రామాల్లో అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రభావాన్ని అంచనా వేయడానికి వచ్చిన సుశీల్ కొద్దిసేపు కలెక్టర్‌తో సంభాషించారు. జిల్లాలోని గిరిజన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ఆయనకు కలెక్టర్ వివరించారు. గిరిజన జనాభా సమ్మిళిత అభివృద్ధి లక్ష్యం దిశగా కేంద్ర మంత్రిత్వ శాఖ చేపట్టిన పథకాలు, కార్యక్రమాల ప్రభావంపై మాట్లాడామని సుశీల్ బడింగ్ చెప్పారు.

నకిలీ బంగారంతో టోకరా

ఆకివీడు : కారులో వచ్చి బంగారు ఆభరణాలున్నాయి కొంటారా? అని ఆ మహిళ షాపు యజమానులకు ఆభరణాల్ని చూపిస్తుంది. హాల్‌మార్కులు, 916 చెకింగ్‌ల తరువాత ఆ ఆభరణాల్ని షాపు యజమానులు కొనుగోలు చేస్తున్నారు. అయితే అవి నకిలీవని తేలడంతో చివరకు లబోదిబోమంటున్నారు. ఈ తరహా ముఠా ఇటీవల భీమవరం, పాలకొల్లు, నర్సాపురం, రాజోలు తదితర ప్రాంతాల్లోని బంగారు షాపుల్లో నకిలీ బంగారం ఇచ్చి అసలైన బంగారం పట్టుకుపోతున్నారు. ఈ విధంగా మార్పిడి చేసిన బంగారం విలువ రూ.12.70 లక్షలకు పైగా ఉంటుందని ఆయా షాపు యజమానులు చెబుతున్నారు. మచిలీపట్నంకు చెందిన పామర్తి శ్రావణి స్థానికంగా కొప్పర్తి గోపాలరావు జ్యూయలర్స్‌కు వచ్చింది. చిన్న పిల్లల మురుగులు అమ్మేందుకు రాగా.. షాపు యజమానికి అనుమానం వచ్చి నిలదీయడంతో అసలు విషయం బయటపడింది. దీంతో ఆమెను షాపులోనే నిర్బంధించి, విషయాన్ని సోషల్ మీడియా ద్వారా బయటపెట్టడంతో మోసపోయిన వివిధ షాపుల యజమానులు సంఘటనా స్థలానికి చేరుకుని మహిళను నిలదీశారు. అనుమానం వస్తే పోలీస్ కేసు పెట్టుకోండి, నాకు మాజీ ఎమ్మెల్యే కొల్లు రవీంద్ర తెలుసు అని చెప్పడంతో షాపు యజమానులు బిత్తరపోయారు. దీంతో కొంత మంది స్థానిక గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మేకా పార్వతి దృష్టికి తీసుకువెళ్లారు. ఆమె సంఘటనా స్థలానికి చేరుకుని ఆ మహిళను ప్రశ్నించారు. నకిలీ బంగారంపై ఆమెను అక్కడ నుండి కదలనివకుండా షాపు యజమానులు నిలదీశారు. ఆమె నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో విషయాన్ని పోలీసులకు చెప్పి కేసు పెట్టేందుకు నిర్ణయించుకున్నారు. షాపు యజమానులు భీమవరం రూరల్‌పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నేరాల నియంత్రణే లక్ష్యం

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లాలో ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఉత్తమ సేవలు అందించారని, నేరాలను నియంత్రించటమే తమ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ డీ.మేరీ ప్రశాంతి చెప్పారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రాత్రి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కరరావు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు సమావేశంలో పాల్గొన్నారు. 2023లో నాటు సారా తయారీ దారులపై 2216 కేసులు నమోదు చేసి, 2402 మందిని అరెస్ట్ చేశామని, వారినుంచి 3871.099 లీటర్ల ఐఎంఎఫ్ఎల్ మద్యాన్ని, 59781.5 లీటర్ల నాటుసారా, 81,250 లీటర్ల బెల్లం ఊటను స్వాధీనం చేసుకున్నామన్నారు.

భారీగా గంజాయి సీజ్

గంజాయి రవాణాపై 23 కేసులు నమోదు చేసి, 102 మందిని అరెస్టు చేశామనఅనరు. రూ.94,17,800ల విలువైన 974.515 కేజీల గంజాయిని సీజ్ చేసి 14 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 1318 పేకాట కేసుల్లో 5,234 మందిని అరెస్ట్ చేసి రూ.1,00,60,555 నగదు, 316 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కోడి పందేలపై 677 కేసుల్లో 2,385 మందిని అరెస్టు చేసి రూ.17,83,253 నగదు, 894 కోడిపుంజులు, 2,328 కోడి కత్తులు, 379 వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. క్రికెట్ బెట్టింగుల్లో కేసుల్లో రూ.13,22,990 నగదు స్వాధీనం చేసుకున్నారు.

క్లుప్తంగా

సీఎంను కలిసిన అప్సడా వైస్ చైర్మన్



సీఎంతో మాట్లాడుతున్న అప్సడా వైస్‌చైర్మన్ వడ్డి రఘురాం

తాడేపల్లిగూడెం: విద్యాదీవెన కార్యక్రమానికి శుక్రవారం భీమవరం వచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని అప్సడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం మర్యాదపూర్వకంగా కలిశారు. అప్సడా ఏర్పడిన అనంతరం మూడుసార్లు ఫీడ్‌ధరలు రోల్‌బ్యాక్ చేసి, ధరలు పెరగకుండా ఆక్వా రంగానికి చేసిన మేలుకు రైతులు కృతజ్ఞతలుతెలుపుతున్నారని, సీఎంకు వివరించినట్లు రఘురాం చెప్పారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో విశేష పూజలు



కనకమహాలక్ష్మి ఆలయం వద్ద కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని ఏరియా ఆసుపత్రి సమీపంలోని కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం 500 మంది మహిళలచే భారీగా కుంకుమ పూజలు జరిగాయి. తొలుత ఆలయంలో విఘ్నేశ్వర పూజ, ఆలయ కమిటీ సభ్యులు కాళ్ళ గోపికృష్ణ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బైరాగిమఠంలో ధనుర్మాస ఉత్సవాలు



వేణుగోపాల స్వామి ఆలయంలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

పెంటపాడు: మండలంలోని బైరాగి మఠంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆలయ అర్చకులు త్రిలోచన్ దాసు, పూర్ణచంద్రత్రిపాఠిలు ఆధ్వర్యంలో గోదాదేవికి విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పిట్ పర్సన్ రవిశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా వేణుగోపాల స్వామికి పంచామృతాభిషేకాలు, తులసీ పూజలు ప్రత్యేకంగా నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

ఈవీఎంలపై అవగాహన



వేల్పూరులో ప్రజలకు ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తణుకు టౌన్: మండలంలోని వేల్పూరు, దువ్వ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద శుక్రవారం తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈవీఎంలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈవీఎంల పనితీరుపై గ్రామంలోని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఈవీఎంలపై ప్రజలు అడిగిన ప్రశ్నలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు నున్నా దుర్గాప్రసాద్, నాయకులతో పాటు ఏఎస్‌వో ఏ గోవర్ధనరావు, డిప్యూటీ తహసీల్దార్ సూర్యనారాయణరాజు, వీఆర్‌వో నూతంగి నరసయ్య, అప్పన్న, సుధాకర్‌రావు, ఉపాధ్యాయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా యూత్ క్రిస్మస్ వేడుకలు



గూడెం టౌన్ ఎ.క్లాస్ ప్యారిస్ చర్చిలో కీర్తనలు ఆలపిస్తున్న దృశ్యం

పెంటపాడు: క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకొని గూడెం టౌన్ ఎ.క్లాస్ ప్యారిస్ చర్చిలో శుక్రవారం స్త్రీల క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేకించి స్త్రీలు బైబిలు పఠనం, కీర్తనలు, ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సంఘ గురుమండల అధ్యక్షుడు డీఎల్ ఫీనెహాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

వీల్ చైర్ల బహూకరణ

తాడేపల్లిగూడెం: దివ్యాంగులు, వృద్ధుల సౌకర్యార్థం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థానిక రైల్వే స్టేషన్‌కు శుక్రవారం రెండు వీల్ చైర్లను బహూకరించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ సీజీవీ.రంగాచార్యులు, గూడెం బ్రాంచ్ చీఫ్ మేనేజర్ కె.లలిత, హెచ్‌ఆర్ మేనేజర్ సీహెచ్.శ్రీనివాసరావు, స్టేషన్ మేనేజర్లు వై.నాగరాజు, ఏ.దోనరాజు, చీఫ్ కమర్షియల్ సూపర్‌వైజర్ బి.భాస్కరరావు పాల్గొన్నారు.

జోరుగా.. హుషారుగా..

- ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు
- గ్రామాల్లో సందడి వాతావరణం



తణుకు టౌన్: ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్ ఆవరణలో ఆడుదాం ఆంధ్ర పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

తాడేపల్లిగూడెం రూరల్: విద్య, క్రీడల్లో విద్యార్థులు రాణించాలని, అలాగే క్రీడలతోనే మంచి ఆరోగ్యం సాధ్యపడుతుందని వైఎస్సార్ సీపీ మండల మహిళా అధ్యక్షురాలు నూనె రాధాకుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని కొమ్ముగూడెం , కడియద్ద, ఆరుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా షటిల్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకుమారి మాట్లాడుతూ విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు నిర్వహిస్తుందన్నారు. తద్వారా జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి బి.ఫణికుమార్, సీహెచ్.చంద్రరాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాలు

తణుకు టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు తెలిపారు. మండలంలోని కొమరవరం గ్రామ సచివాలయం పరిధిలోని ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్ ఆవరణలో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను నిర్వహించారు. శుక్రవారం తణుకు మండలం కొమరవరం గ్రామంలోని కొమరవరం, యర్రాయి చెర్వు, మహాలక్ష్మీ చెరువు గ్రామాల్లో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరిబండి రాజేష్, సొసైటీ అధ్యక్షుడు నిమ్మకాయల సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం... ఆంధ్ర పోటీలను సద్వినియోగం చేసుకోండి

పెంటపాడు: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర పోటీలు మండలంలో జోరుగా సాగుతున్నాయి. శుక్రవారం పెంటపాడులోని కళాశాల సెంటర్, బేసిక్‌స్కూల్, ఎస్టీవీఎన్ హిందూ హైస్కూల్‌తో పాటు, మీనవిల్లూరు జెడ్పీ స్కూల్, విప్పర్రు జెడ్పీస్కూల్ ప్రాంతాల్లో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో షటిల్, తదితర క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండేపాడు గ్రామ సర్పంచ్ కట్టా దానయ్య మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం సాధ్యపడుతుందన్నారు. ఆడుదాం ఆంధ్ర పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ పార్టీ నాయకులు చల్లా కుమారస్వామి, చల్లా లింగమూర్తి, పెంటపాడు ఎంఈవో టీవీ రామకృష్ణ, పలువురు కార్యదర్శులు రామకృష్ణ, భుజంగరావు, రామారావులతో పాటు, పీడీటీలు సత్తి కన్నారెడ్డి, శ్రీనివాసరెడ్డి, యోహాన్, వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఇంటింటా ఆనందం



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

తాడేపల్లిగూడెం అర్బన్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కుల, మత, రాజకీయాలకు అతీతంగా పేదరికమే ప్రమాణికంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఇంటింటా ఆనందం వెల్లివిరుస్తుందని 1,2 పట్టణ కన్వీనర్లు కర్రి భాస్కరరావు, కొలుకులూరి ధర్మరాజు తెలిపారు. పట్టణంలో 10, 11, 12, 34, 35 వార్డుల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తక్షణమే ప్రతి గడపకు సంక్షేమం పేరుతో లక్షల రూపాయాల లబ్ధిని అందించారన్నారు. అమ్మ ఒడి, రైతు భరోసా, సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ తదితర ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలు ఇంటిముంగిటకే అందజేస్తూ ముఖ్యమంత్రి జగన్ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. గత తెదేపా ప్రభుత్వం పసుపు కుంకుమ పేరుతో మహిళలను మోసం చేసిందని విమర్శించారు. జగన్ సహకారంతో నియోజకవర్గాన్ని వందలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్న ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు నియోజకవర్గ ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కొట్టు సత్యనారాయణను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను వలంటీర్లకు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అడ్డాల నర్సింహరావు, కోడే శ్రీను, తాళ్ళూరి మురళీ, పెనుగొండ ఆంజనేయులు, మద్దుల ప్రసాద్, వట్టి బుజ్జి, షేక్ నౌషద్, తాడేపల్లి శ్యాం బాబు, బోళ్ళ కల్యాణి, తాడిపర్తి రజని, దింటకుర్తి లీలావతి, బోనం ధనలక్ష్మి, చామన సూర్య చంద్రరావు, ధనకొండ, మారిశెట్టి రమణ, అచ్యుత శ్రీనివాస్, ఆయా వార్డుల మహిళలు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడేలా అటానమస్ ఎలక్ట్రికల్ వాహనం



మాట్లాడుతున్న బోషణ్ మోటార్స్ ఇంజనీరింగ్ ఆపరేషన్ హెడ్ సూరి

భీమవరం: రైతులకు వివిధ రకాలుగా ఉపయోగపడే విధంగా అటానమస్ ఎలక్ట్రికల్ వాహనాన్ని రూపొందించినట్లు బోషణ్ మోటార్స్ ఇంజనీరింగ్ ఆపరేషన్ హెడ్ భూపతిరాజు సూరి చెప్పారు. భీమవరం ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అటానమస్ ఎలక్ట్రికల్ వాహనం రైతాంగానికి ఏ విధంగా ఉపయోగపడుతుంది? వాహనం పనితీరు అనే అంశంపై నిర్వహించిన వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడారు. ఆండ్రాయిడ్ ఫోన్ సహాయంతో నిర్దేశిత మార్గంలో వాహనం డ్రైవర్ లేకుండానే వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లి పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం.జగపతిరాజు, ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ హెడ్ బీఆర్‌కే వర్మ, కళాశాల ఉపాధ్యక్షుడు సాగి విఠల్ రంగరాజు, బోషణ్ మోటార్స్ హెడ్ ఆఫ్ రోబోటిక్స్ వైస్ ప్రెసిడెంట్ జయ శ్రీధరన్ తదితరులు పాల్గొన్నారు.

బలుసులమ్మకు విశేష పూజలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణ ఇలవేల్పు బలుసులమ్మ అమ్మవారికి శుక్రవారం సందర్భంగా ఆలయం వద్ద విశేష పూజలు జరిగాయి. భక్తులు, దాతల సహకారంతో భారీ అన్నసమారాధన నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక పూలతో విశేషంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొట్టు అంజిబాబు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

14 నుంచి మహంకాళమ్మ జాతర మహోత్సవాలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని కొబ్బరితోట శ్రీదేవి మహంకాళమ్మ జాతర మహోత్సవాలు ఈనెల 14 నుంచి నిర్వహిస్తున్నట్లు నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షుడు యెగ్గిన నాగబాబు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పందిర రాట మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, ఏడుకొండలు, శ్రీను, ఆదినారాయణ, రాఘువులు, గాంధీ, బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'వికసిత్ భారత్'

ఇరగవరం: మండలంలోని గోటేరు, కె ఇల్లిందలపర్రు, అర్జునుడు పాలెం గ్రామాల్లో సర్పంచ్‌లు జుత్తిగ గాయిత్రి, మట్టా నాగమణి, పోతుల గంగాధర్ అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు తెలిపారు. పలువురు బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు జుత్తిగ రాజేశ్వరి, పిల్లి కాంత కుమారి, బీజేపీ తణుకు నియోజకవర్గ కన్వీనర్ అయినంపూడి శ్రీదేవి, ఎంపీడీవో ఎ శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం

యలమంచిలి: గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో చించినాడలో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలకొల్లు నియోజకవర్గానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ, సర్పంచ్ దంగేటి రాజమణి, ఎంపీటీసీ సభ్యురాలు నల్లి సంధ్యారాణి, ఉప సర్పంచ్ రుద్రరాజు చిన్న, రావూరి వెంకటకోటి మురళీకృష్ణ పాల్గొన్నారు.

సాంకేతిక విద్యతో ఉన్నత భవిష్యత్

యలమంచిలి: పాఠశాలస్థాయి నుంచే విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడం ద్వారా వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలన్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. కనకాయలంక గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం ఆయన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్దా శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ నిమ్మల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా పేదలకు ఉన్నత, సాంకేతిక విద్యనందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని పెనుగొండ ఎంపీటీసీ సభ్యుడు తాడి సుబ్బిరెడ్డి అన్నారు. శుక్రవారం పెనుగొండలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు.

ఆర్బీకేలు రైతు నేస్తాలు

- గ్రామాల్లో వ్యవసాయ విప్లవం
- ప్రభుత్వ సహాయ సహకారాలన్నీ గ్రామంలోనే
- వేగంగా ఆర్బీకే భవన నిర్మాణాలు
- పెట్టుబడి సాయంతో పెరిగిన రైతు పరపతి



దర్శిపర్రులో నూతనంగా నిర్మించిన ఆర్బీకే కేంద్రం

పెంటపాడు: రైతే రాజు అనేది దశాబ్దాలుగా నెరవేరని నినాదంలా ఉండిపోయింది. కానీ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో దివంగత మహానేత డాక్టర్.వై.ఎస్.రాజశేఖరరెడ్డి నిజం చేసి చూపించారు. ఆదే వరవడిలో మరో నాలుగడుగులు ముందుకు వేసి దేశం యావత్తూ మన రాష్ట్రం వైపు చూసేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నదాతలకు అండగా నిలుస్తున్నారు. రాష్ట్రంలో ఆయన నేతృత్వంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతు భరోసా పేరుతో రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నారు. రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఆశయంతో వ్యవసాయ సిబ్బందిని, వ్యవసాయ గ్రంథాలను అందుబాటులో ఉంచుతూ రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల ద్వారా విత్తనం నుంచి పంట కొనుగోలు, వరకు రైతులకు అండగా ఆసరాగా నిలుస్తున్నారు.

గ్రామ స్థాయిలోనే రైతులకు అండగా...

గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏ చిన్న అవకాశం వచ్చిన రైతులు మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయానికి పరుగులు పెట్టాల్సి వచ్చేది. నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామ స్థాయిలోనే రైతుల వద్దకు అవసరమైన అన్ని సేవలు వచ్చి చేరాయి. మండలంలోని రూరల్ 25గ్రామాల్లో 20ఆర్బీకేలు ఉన్నాయి. వీటిలో 7కోట్ల భవనాల నిర్మాణాలు పూర్తికాగా, మిగిలినవి వివిధ దశల్లో నిర్మాణాలు ప్రగతిలో ఉన్నాయి. వీటి ద్వారా రైతులకు విత్తనం అందించడం నుంచి పండిన పంట కొనుగోలు వరకు వ్యవసాయ సహాయకులు అండగా ఉంటున్నారు. సాగులో సూచనలు, సలహాలు అందించడంతో పాటు ఈ-క్రాఫ్ నమోదు, పంట నష్టం వస్తే వెంటనే అంచనా వేసి ఇన్‌పుట్ సబ్సిడీ అందించే చర్యలు తీసుకుంటున్నారు. ఆర్బీకేల్లో సిబ్బంది రైతులకు అవసరమైన వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సకాలంలో రాయితీపై అందిస్తున్నారు. పంట బీమా వంటి చేపడుతున్నారు. పశువుల బీమా, వైద్య సహాయం, వాటికి కావాల్సిన సంపూర్ణ దాణా వంటి సేవలు అందించడంలో ఆర్బీకేలు విశేష సేవలు అందిస్తూ పాడి రైతులకు కూడా అండగా నిలుస్తున్నాయి.

కంటికి రెప్పలా కాపాడుతున్నారు



రైతుల కోసం అది చేస్తాం, ఇది చేస్తాం అని చెప్పడమే కానీ నా సర్వీసులో రైతులను కంటికి రెప్పలా కాపాడుతున్న ప్రభుత్వాన్ని ఇప్పుడే చూస్తున్నాను. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు ఆదుకుంటున్న తీరు చూస్తేంటే నిజంగా రైతు రాజులా నిలబడతారనే నమ్మకం కలుగుతోంది.

– కె. పార్థసారధి, మండల వ్యవసాయాధికారి

జగనన్నకు రుణపడి ఉంటాం



ఈ క్రాఫ్ బుక్కింగ్ వల్ల రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంది. దీని కోసం ఆర్బీకే సిబ్బంది ఖరీఫ్, రబీ సీజన్‌లలో చేపట్టే ఈ క్రాఫ్ మాలాంటి రైతులకు ఎంతో ఉపయో గంగా ఉంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దెబ్బతిన్న ఇన్సూరెన్స్‌ను జగనన్న ప్రభుత్వం సకాలంలో అందిస్తోంది. పంటల బీమా పథకం కింద నష్టపరిహారం రావడం పట్ల సీఎం జగనన్నకు ఎంతో రుణపడి ఉంటాం.

– దేవరశెట్టి రాంబాబు, బి.కొండేపాడు, రైతు

పెన్షనర్లు తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి



పెన్షనర్ల కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న డిప్యూటీ డైరెక్టర్ గణేష్

తాడేపల్లిగూడెం (టీఓసీ): సబ్ ట్రెజరీ సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని ఖజానా శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) గణేష్ వెల్లడించారు. పట్టణంలోని ఉప ఖజానా రికార్డులను శుక్రవారం గణేష్ పరిశీలించారు. అనంతరం సీనియర్ సిటిజన్ భవనంలో జరిగిన సమావేశంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రానున్న సంవత్సరంలో పెన్షనర్లు తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలన్నారు. అలాగే ఆన్‌లైన్ పోర్టల్స్ కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు. పెన్షనర్లు చనిపోతే వారి కటుంబ సభ్యులకు మట్టి ఖర్చులు నిమిత్తం రూ.25వేలు అందజేయాలని ప్రభుత్వం ఆదేశించిందని పేర్కొన్నారు. పెన్షనర్లు డీఏ, ఏరియర్స్ బకాయిలపై స్పందిస్తూ ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే జమ చేయడం జరుగుతుందన్నారు. ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎస్టీఓ హరికుమార్, పెన్షనర్లు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌జీలో వసతుల పరిశీలన



సభ్యులకు స్వాగతం పలుకుతున్న కళాశాల సిబ్బంది

పెంటపాడు: మండలంలోని డీఆర్ గోయంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శుక్రవారం నాక్ పీర్ టీం సభ్యుల బృందం పర్యటించారు. ఈ సందర్భంగా కళాశాలలోని మౌలిక సదుపాయాల కల్పన భవనాలను, వసతులను పరిశీలించారు. విద్యార్థులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతోనూ వేర్వేరుగా సమావేశమయ్యారు. వారి అభిప్రాయాలను నమోదు చేసుకొన్నారు. అనంతరం క్రీడా సౌకర్యాలు, పలు ల్యాబ్‌లు, విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారికి కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. వెంకటేశ్వరరావు, అధ్యాపక సిబ్బందితో పాటు, కళాశాల దాత ఓపీ గోయంకా తదితరులు టీం సభ్యులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం మరో రెండు రోజులపాటు జరగనున్నట్లు ప్రిన్సిపాల్ వెవెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి యు.ప్రేమ్ సాగర్, అధ్యాపకులు జాన్‌బాబు, గోపాల్ పాల్గొన్నారు.

కళాకారుల సంక్షేమ సంఘ సేవలు అభినందనీయం



సమావేశంలో మాట్లాడుతున్న కొల్లి రమావతి

తాడేపల్లిగూడెం (టీఓసీ): రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘ సమావేశం శుక్రవారం రాత్రి స్థానిక గీతా మందిరం ప్రాంగణంలో నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ కొల్లి రమావతి పాల్గొని కళాకారుల సేవలను కొనియాడారు. ట్రాక్ సంగీత విభావరి, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. కళాకారుడు ఆకుల నాగేశ్వరరావుకు గౌరవ సత్కారం, ప్రముఖ హార్మోనియం కళాకారుడు మోతే కృష్ణకు కళా సత్కారం, విశ్రాంత ఉపాధ్యాయుడు మారం నరసింహారావుకు ఉద్యోగ సేవా పురష్కారం, అనారోగ్యంతో బాధపడుతున్న కళాకారిణి సీహెచ్.లలిత కుమారికి ఆర్థిక సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, కళాకారులు, సాహితీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

టెక్‌ఫెస్ట్‌లతో మేధో సంపత్తి పెరుగుదల



విష్ణు కళాశాలలో వేలియంట్ -2కె23 సావెనీర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

భీమవరం: టెక్ ఫెస్ట్‌లు విద్యార్థుల మేధో సంపత్తి పెంపొందించుకునేందుకు ఉపయోగపడతాయని క్లియర్ ట్రయిల్ టెక్నాలజీస్, వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రభు చరణ్ గారపాటి అన్నారు. విష్ణు ఇన్‌స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ లో వేలియంట్ - 2కె23 జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియం ఆవిష్కరణ మహోత్సవంలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. లేటెస్ట్ టెక్నాలజీ అయిన ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్స్, చాట్ జీపీటీ, మెషిన్ లెర్నింగ్ వంటి సాంకేతిక అంశాలను ఉపయోగించి నూతన ఆవిష్కరణల దిశగా విద్యార్థులు పురోగమించాలన్నారు.